## సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలి



ఆడిట్ కోర్సు ప్రారంభోత్సవంలో వీసీ బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 3 : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ బాలకిష్టారెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని యూజీసీ ఆడిటోరియంలో రీసెర్చ్ మెథడాలజీస్ అన్న అంశంపై నిర్వహించిన ఒక వారం ఆడిట్ కోర్సును వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రొఫెసర్ తులసీరాంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ అవసరం ఉందని, పరిశోధనాత్మక ఉత్పత్తులు రాబట్టడానికి ఇలాంటి పరిశోధనలు ఎంతో అవసరమన్నారు. ఏవియేషన్ పరిశోధన విద్యార్థులు సమయ నియంత్రణ, నిశ్చయంతో ముందుకు సాగాలన్నారు.

## 25 నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు

- మార్చి 10 నుంచి ఐసెట్.. 17 నుంచి పీజీఈసెట్‌లకు..
- ప్రాథమిక కీపై అభ్యంతరాలకు ఫీజు



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో బీటెక్, బీఫార్మసీతో పాటు డిప్లొమా అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎప్‌సెట్(ఈఏపీసెట్)కు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది. సోమవారం జేఎన్‌టీయూహెచ్‌లో ఎప్‌సెట్‌తో పాటు పీజీఈసెట్, ఐసెట్ కమిటీల సమావేశాలు నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్ ఇన్‌ఛార్జి వీసీ, ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, విద్యామండలి ఉపాధ్యక్షుడు పురుషోత్తం, ఎస్.కె.మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, కన్వీనర్ ఆచార్య బి.డీన్‌కుమార్, కోకన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి పాల్గొని దరఖాస్తుల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ...మిగతా 2లో

## 25 నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి ఎప్‌సెట్ సహా అన్ని ప్రవేశ పరీక్షలు ముగిసిన తర్వాత అధికారులు విడుదల చేసే ప్రాథమిక కీపై అభ్యంతరాలు తెలపాలంటే ఒక్కో ప్రశ్నకు రూ.500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని నిర్ణయించారు. సదరు అభ్యంతరం సరైందని నిపుణుల కమిటీ భావిస్తే ఫలితాలు విడుదల చేసిన వారంలో డబ్బులు తిరిగిచ్చేస్తారు. జాతీయస్థాయి పరీక్షలైన జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ తదితర పరీక్షల్లో ఈ విధానం కొనసాగుతోంది. ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన పీజీఈసెట్ కమిటీ సమావేశంలో సెట్ కన్వీనర్ ఏ.అరుణకుమారి, కోకన్వీనర్ బి.రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ఐసెట్ కమిటీ సమావేశంలో మహాత్మాగాంధీ వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ ఆచార్య అలువాల రవి తదితరులు పాల్గొని దరఖాస్తుల షెడ్యూలును నిర్ణయించారు.

**ముఖ్యాంశాలివీ..**

◆ ఇప్పటివరకు అన్‌రిజర్వుడ్ కోటా 15% సీట్లకు తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీపడుతున్నారు. రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్లు దాటినందున ఆ కోటా విషయమై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. నోటిఫికేషన్ విడుదల చేసే నాటికి ప్రభుత్వం నుంచి స్పష్టత రాకుంటే.. ప్రవేశాల నాటికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తుది నిర్ణయం ఉంటుందని నోటిఫికేషన్‌లో పొందుపరచాలని కమిటీ నిర్ణయించింది.

◆ దివ్యాంగులకు ఉన్నత విద్యా కోర్సుల్లో 5% రిజర్వేషన్ కేటాయించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటివరకు దృష్టి లోపం, వినికిడి-మూగ, అంగ వైకల్యం అనే మూడు కేటగిరీలు(ఏ, బీ, సీ) ఉండగా.. 3% రిజర్వేషన్ ఉంది. కొత్తగా నాలుగో కేటగిరీ(డీ)గా ఆటిజం లాంటి మానసిక వైకల్యం, అయిదో కేటగిరీ(ఇ)గా ఒకటికి మించి వైకల్యాలను చేర్చారు. ఒక్కో కేటగిరీకి ఒక శాతం చొప్పున రిజర్వేషన్ ఉంటుంది. వారి సామాజికవర్గాల మొత్తం రిజర్వేషన్‌లోనే వారికి సీట్లు కేటాయిస్తారు. ఉదాహరణకు ఆటిజం విద్యార్థి ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారైతే వారికి కేటాయించిన 15% రిజర్వేషన్‌లో సీటు కేటాయిస్తారు.

**మూడు ప్రవేశ పరీక్షల దరఖాస్తుల షెడ్యూల్**

| విషయం | ఎప్‌సెట్ | ఐసెట్ | పీజీఈసెట్ |
|---|---|---|---|
| నోటిఫికేషన్ | ఫిబ్రవరి 20 | మార్చి 6 | మార్చి 3 |
| దరఖాస్తుల ప్రారంభం | ఫిబ్రవరి 25 | మార్చి 10 | మార్చి 17 |
| ఆలస్య రుసుం లేకుండా గడువు | ఏప్రిల్ 4 | మే 3 | మే 19 |
| పరీక్ష తేదీలు | ఏప్రిల్ 29, 30 (అగ్రికల్చర్)<br>మే 2-5 ఇంజినీరింగ్ | జూన్ 8, 9 | జూన్ 16-19 వరకు |

## ప్రజాప్రయోజన పరిశోధనలు అవసరం



తరగతులు ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ బాలకిష్టారెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పరిశోధనల దిశగా దృష్టి సారించాలని జేఎన్‌టీయూహెచ్ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. సోమవారం యూజీసీ ఆడిటోరియంలో రీసెర్చ్ మెథడాలజీస్ ఆడిట్ కోర్సు తరగతులను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించి మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవియేషన్ రంగంలో అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. తరగతులు ఈ నెల 8వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ తులసీరాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ప్రయోజనానికి పరిశోధనలు చేయాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సమాజ ప్రయోజనానికి తోడ్పడే పరిశోధనలు చేయాలని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ హెచ్‌లో రిసెర్చ్ మెథడాలజీస్ అనే అంశంపై ఒక వారము ఆడిట్ కోర్సు ప్రారంభోత్సవం యూజీసీ హెచ్‌ఆర్డీసీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ అవసరం ఉందని పేర్కొన్నారు. ఇన్నోవేటివ్ ఉత్పత్తులు రాబట్టడానికి ఇలాంటి పరిశోధనలు ఎంతో అవసరమని చెప్పారు. ఏవియేషన్ వంటి రంగాల్లో పెరుగుతున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశోధన చేస్తున్న విద్యార్థులు సమయ నియంత్రణ, నిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రొఫెసర్ తులసీరాం దాస్ మాట్లాడుతూ మంచి పరిశోధకుడు కావడానికి అవసరమైన గుణాలను అలవరచుకోవాలని తెలిపారు. .ఈ ఒక వారపు వర్క్ షాప్ 2024 ఫిబ్రవరి 8వ తేదీ వరకు కొనసాగనుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే సంస్థల పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, ప్రముఖ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, జేఎన్‌టీయూహెచ్ అధ్యాపకులు పాఠాలు బోధించి, అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూహెచ్ ఆర్ అండ్ డీ సెల్ విజయవంతంగా నిర్వహించారు.

# ప్రస్తుత యుగంలో మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ అవసరం ఉంది

- జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి
- జేఎన్‌టీయుహెచ్‌లో మెథడాలజీస్ అనే అంశంపై ఒక్క వారం ఆడిట్ కోర్సు ప్రారంభం
- ఇన్నోవేటివ్ ఉత్పత్తులు రాబట్టడానికి ఇలాంటి పరిశోధనలు ఎంతో అవసరం
- 8వ తేదీ వరకు కొనసాగనున్న వర్క్ షాప్





కూకట్‌పల్లి, ఫిబ్రవరి 03, (నవభూమి ప్రతినిధి) : ప్రస్తుత యుగంలో మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ అవసరం ఉందని జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. జేఎన్టీయూ హెచ్ లో రిసెర్చ్ మెథడాలజీస్ అనే అంశంపై ఒక్క వారం ఆడిట్ కోర్సు ప్రారంభోత్సవం యూజీసీ హెచ్ఆర్డీసీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ సమాజ ప్రయోజనానికి తోడ్పడే పరిశోధనలు చేయాలన్నారు. ఇన్నోవేటివ్ ఉత్పత్తులు రాబట్టడానికి ఇలాంటి పరిశోధనలు ఎంతో అవసరమని చెప్పారు. ఏవియేషన్ వంటి రంగాల్లో పెరుగుతున్న అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు. ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశోధన చేస్తున్న విద్యార్థులు సమయ నియంత్రణ, నిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు, తన పరిశోధన అనుభవాలను కూడా ఈ సందర్భంగా పంచుకున్నారు. ప్రొఫెసర్ తులసీరాం దాస్ మాట్లాడుతూ మంచి పరిశోధకుడు కావడానికి అవసరమైన గుణాలను అలవరచుకోవాలని, అలాగే కొత్త టెక్నాలజీలను స్వీకరించేందుకు జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలన్నది చాలా ముఖ్యమని అన్నారు.ఈ ఒక వారపు వర్క్ షాప్ 2025 ఫిబ్రవరి 8వ తేదీ వరకు కొనసాగనుందని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే సంస్థల పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, ప్రముఖ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, జేఎన్టీయూహెచ్ అధ్యాపకులు పాఠాలు బోధించి, అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జేఎన్టీయూహెచ్ ఆర్ అండ్ డీ సెల్ విజయవంతంగా నిర్వహించారు